మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 33
పేజీలు : 3

బుధవారం 20.08.2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ



మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్

ఏజెంట్లు కావలెను

కేంద్రప్రభుత్వ డిజిటల్ మీడియా (2021) గైడ్ లైన్స్‌కి లోబడి నిర్వహణలో ఉన్న జీఎస్టీ లైసెన్స్ కలిగిన టీమీడియా (డిజిటల్) లో పని చేయడానికి మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను.

అనుభవం ఉన్న వారికీ ప్రాధాన్యత, కొత్త వారికీ అవకాశం కలదు.
వివరాలకు కోసం : 8919710365, 7382990365, 8498972434 కాల్ / మెసెజ్ చేయండి.


GSTIN:36FDKPS1308P1ZX

టి-మీడియా
సామాజికం ... ప్రజల పక్షం...
epaper,www.tmedia.net.in YouTube facebook


# డేంజర్ మార్క్ దాటిన యమునా నది

## ఉత్తరాది రాష్ట్రాల్లో భారీ వర్షాలు









**టి మీడియా, ఆగస్టు 19,ఢిల్లీ :**
దేశంలో రిసిన భారీ వర్షాల కారణంగా దిల్లీ, మహారాష్ట్ర, హరియాణా, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ అతలాకుతలం అయ్యాయి. ఒక్కసారిగా ముంచుకొచ్చిన వరదల వల్ల పలు ప్రాంతాలు జలమయ్యాయి. రహదారులు జలదిగ్బంధం కావడంతో జనజీవనం అస్తవ్యస్తమైంది. ఈ నేపథ్యంలో అధికారులు అప్రమత్తమై వరద ప్రభావిత ప్రాంతాల్లో విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు. సహాయక చర్యలను ముమ్మరం చేశారు.

**ఉధృతంగా ప్రవహిస్తున్న యమునా నది**

దేశ రాజధాని దిల్లీని వరదలు అతలాకుతం చేస్తున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా నీటి మట్టం పెరగడంతో ఆదివారం హరియాణాలోని హత్నీకుండ్ బ్యారేజ్ 18 గేట్లను ఎత్తివేశారు. ఈ క్రమంలో యమునా నది డేంజర్ మార్క్ ను దాటి ప్రవహిస్తోంది. ఈ క్రమంలో దిల్లీ అధికారులు అప్రమత్తమయ్యారు. ఇటీవల కురిసిన వర్షాల తర్వాత యమునా నదిలోకి 1.78 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చి చేరిందని నీటి పారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ విజయ్ గార్గ్ తెలిపారు. ఈ సీజన్?లో ఇదే అత్యధిక నీటి మట్టమని వెల్లడించారు.దిల్లీలోని ఓల్డ్ రైల్వే బ్రిడ్జి వద్ద యమునా నదిలో నీటి మట్టం మంగళవారం ఉదయం 8 గంటలకు 205.79 మీటర్లకు చేరుకుంది. సోమవారం మధ్యాహ్నం నదిలో నీటి మట్టం 205.55 మీటర్ల ఉండగా, మంగళవారం డేంజర్ మార్క్?ను దాటేసి ప్రవహిస్తోంది. పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తున్నామని, వరదలను ఎదుర్కొవడానికి ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత ఏజెన్సీలను కోరినట్లు అధికారులు తెలిపారు. అలాగే దేశ రాజధాని దిల్లీలో మంగళవారం ఉరుములతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది. నగరంలో కనిష్ట ఉష్ణోగ్రత 26.7 డిగ్రీల సెల్సియస్ గా నమోదైందని పేర్కొంది. ఇది సాధారణం కంటే 0.2 డిగ్రీలు తక్కువ, గరిష్ట ఉష్ణోగ్రత 35 డిగ్రీల సెల్సియస్?గా ఉందని స్పష్టం చేసింది. అలాగే దిల్లీ గాలి నాణ్యత మంగళవారం నాటికి సంతృప్తికరంగానే ఉందని, ఏక్యూఐ 90గా నమోదైందని వెల్లడించింది.

**హరియాణాలోనూ భారీ వర్షాలు**

అలాగే హరియాణాకు ఐఎండీ అలర్ట్ జారీ చేసింది. రాష్ట్రంలో అనేక జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. రానున్న 2-3 రోజుల పాటు వర్షపాతం కొనసాగుతుందని పేర్కొంది. అయితే ఈ వర్ష తీవ్రత ఓ మోస్తరుగా ఉంటుందని స్పష్టం చేసింది. "భారీ వర్షాలు పడవు. కానీ ఆగస్టు 20 వరకు చిన్న చిరు జల్లులు కురుస్తాయి. ఆగస్టు 21-22 నాటికి వర్షం కొంత తగ్గుతుంది. అయితే రుతుపవనాలు ఆగస్టు 23 తర్వాత 4-5 రోజుల పాటు మళ్లీ చురుకుగా మారతాయి. ముఖ్యంగా ఆగస్టు 23 తర్వాత దక్షిణ హరియాణాలోని గురుగ్రామ్, ఫరీదాబాద్ వంటి కొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ క్రమంలో లోతట్టు ప్రాంతాలు, పొలాల్లో నీరు నిలిచిపోయే అవకాశం ఉంది. అందుకే ఆ ప్రాంత వాసుల జాగ్రత్తగా ఉండాలి. స్థానిక అధికారులు అప్రమత్తంగా ఉండి, తగు జాగ్రత్తలు తీసుకోవాలి. అలాగే పంజాబ్?లోని పఠాన్ కోట్, గురుదాస్ పూర్, హోషియార్ పూర్, జలంధర్, అమృత్ సర్, నవాన్ షహర్, పాటియాలా, రూప్ నగర్, మొహాలితో సహా పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తాయి." అని ఐఎండీ శాస్త్రవేత్త సురేందర్ పాల్ తెలిపారు.

**ముంబయిని వదలని వరదలు**

మహారాష్ట్ర రాజధాని ముంబయితోపాటు పలు జిల్లాలను సోమవారం భారీ వర్షాలు అతలాకుతలం చేశాయి. ప్రభుత్వ, సెమీ గవర్నమెంట్ కార్యాలయాలకు బృహన్ మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ) సెలవు ప్రకటించింది. అత్యవసర సేవలలో ఉన్నవారిని మినహాయించి, మిగతా ప్రైవేట్ ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ చేయడానికి అనుమతించాలని ప్రైవేట్ కార్యాలయాలకు సూచించింది. ముంబయి, దాని శివారు ప్రాంతాలలో అతి భారీ వర్షాల కారణంగా ఐఎండీ రెడ్ అలర్ట్ జారీ చేసిన నేపథ్యంలో బీఎంసీ ఈ నిర్ణయం తీసుకుంది. కాగా, భారీ వర్షాల కారణంగా మంగళవారం ఉదయం ముంబయి లోతట్టు ప్రాంతాల్లో వరదలు సంభవించాయి. పలు ప్రదేశాలలో ట్రాఫిక్ జామ్ అయ్యింది.గత 24 గంటల్లో ముంబయిలోని కొన్ని ప్రాంతాల్లో 250 మి.మీ కంటే ఎక్కువ వర్షపాతం నమోదైందని అధికారులు తెలిపారు. విఖ్రోలిలో అత్యధికంగా 255.5 మి.మీ వర్షపాతం నమోదైందని వెల్లడించారు. సోమవారం ఉదయం 8.30 గంటల నుంచి మంగళవారం ఉదయం 8.30 గంటల మధ్య బైకుల్లాలో 241 మి.మీ, శాంటాక్రూజ్ లో 238.2 మి.మీ, జుహులో 221.5 మి.మీ, బాంద్రాలో 211 మి.మీ వర్షపాతం నమోదైందని పేర్కొన్నారు. భారీ వర్షాల కురుస్తాయని ఐఎండీ హెచ్చరికల నేపథ్యంలో ముంబయి, దాని శివారు ప్రాంతాల్లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, మున్సిపల్ పాఠశాలలు, కళాశాలలు మంగళవారం సెలవు ప్రకటించింది బీఎంసీ.

**సీఎం ఏమన్నారంటే?**

మరోవైపు, భారీ వర్షాల నేపథ్యంలో ముంబయి ప్రాంత వాసులు జాగ్రత్తగా ఉండాలని మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్ సూచించారు. "గత 2 రోజుల్లో మహారాష్ట్రలో విస్తృతంగా వర్షాలు కురిశాయి. అనేక జిల్లాలకు రెడ్ అలర్ట్, ఆరెంజ్ అలర్ట్ జారీ అయ్యాయి. ఆగస్టు 21 వరకు రాబోయే మూడు రోజుల పాటు మహారాష్ట్రలోని సగం జిల్లాలకు రెడ్ అలర్ట్ లేదా ఆరెంజ్ అలర్ట్ ఉన్నాయి. ఈ క్రమంలో ప్రజల భద్రత, సహాయక చర్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి చర్చించాం. రాష్ట్ర కంట్రోల్ రూమ్ ఇప్పటికే జిల్లా కేంద్రాలకు హెచ్చరికలు పంపింది. ఎక్కడ నష్టం జరిగినా సహాయం అందించడానికి మేం అన్ని ప్రయత్నాలు చేస్తున్నాం. రాబోయే రోజుల్లో సంభవించే విపత్తులను మరింత తగ్గించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి" అని ఫడణవీస్ వ్యాఖ్యానించారు.

**పెరిగిన గంగానది నీటి మట్టం**

మరోవైపు, ఉత్తరాఖండ్?లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా హరిద్వార్ లోని గంగా నది నీటి మట్టం డేంజర్ మార్క్?ను దాటేసింది. సోమవారం డేంజర్ మార్క్ కంటే 10 సెం.మీ ఎత్తులో గంగా నది నీటి మట్టం ఉందని అధికారులు తెలిపారు. ఈ క్రమంలో నది, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

**హిమాచల్‌లో స్కూళ్లకు సెలవులు**

హిమాచల్ ప్రదేశ్?లో భారీ వర్షాల కారణంగా వరద నీరు పోటెత్తింది. ఈ క్రమంలో కొన్ని చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. రోడ్లు ధ్వంసమయ్యాయి. దీంతో కులు జిల్లాలోని అన్ని విద్యాసంస్థలకు మంగళవారం సెలవు ప్రకటించారు అధికారులు. వాతావరణ పరిస్థితులు దిగజారుతున్న నేపథ్యంలో విద్యార్థులు, సిబ్బంది భద్రతను నిర్ధారించడం లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు.



# మోదీ అంటే భయమా.. భక్తా

## సీఎం రేవంత్ రెడ్డి

**టి మీడియా, ఆగస్టు 19,హైదరాబాద్:**
సీఎం రేవంత్ రెడ్డి మరోసారి మోదీ సర్కార్‌పై ఫైర్ అయ్యారు. తెలంగాణకు కేంద్రం యూరియా సరఫరా చేయకుండా ప్రధాని మోదీ అడ్డుకుంటున్నారని ఆరోపించారు. మోదీకి మొదటి నుంచి తెలంగాణపై వివక్షత భావం ఉందని తెలిపారు. రాష్ట్ర రైతాంగానికి అవసరం మేరకు.. యూరియా సరఫరా చేయకుండా.. వివక్ష పూరిత వైఖరి ప్రదర్శిస్తోన్న కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరిని పార్లమెంట్‌లో రాష్ట్ర కాంగ్రెస్ ఎంపీలు ఎండగట్టారని పేర్కొన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలతో.. గొంతు కలిపి పార్లమెంట్‌లో తెలంగాణ రైతుల పక్షాన నిలిచిన ఎంపీ ప్రియాంక గాంధీకి సీఎం ఎక్స్ వేదికగా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.రాష్ట్ర రైతాంగ అవసరాల మేరకు యూరియా సరఫరా చేయాలని లేఖల రూపంలో, విజ్ఞప్తుల రూపంలో పదే పదే కోరినా కేంద్రం స్పందించకపోవడం దారుణమని సీఎం రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్త చేశారు. రాష్ట్ర రైతాంగానికి అండగా నిలవాల్సిన కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ మోదీ భజనలో బిజీగా ఉన్నారని విమర్శించారు. మన రైతుల కోసం.. మోదీ సర్కారుపై ఒత్తిడి తెచ్చేందుకు మాతో కలిసి రావాల్సిన.. బీఆర్ఎస్ ఎంపీలు పార్లమెంట్‌లో పత్తా లేరని ఎద్దేవా చేశారు. గల్లీలో లొల్లి చేయడానికి ఉత్సాహం చూపే వాళ్లు ఢిల్లీలో మోదీని ప్రశ్నించడానికి ఎందుకు భయపడుతున్నారని రేవంత్ ప్రశ్నించారు. మోదీ అంటే భయమా.. భక్తా..అని సీఎం నిలదీశారు.

# కల్తీ మద్యం గుట్టు రట్టు

## ఇద్దరు అరెస్ట్

**టీ మీడియా ,ఆగస్టు 19,ఏలూరు :**
ఏపీలో కల్తీ మద్యం సరఫరాపై అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఎప్పటికప్పుడూ తనిఖీలు నిర్వహిస్తూ వీటి గుట్టును రట్టు చేస్తున్నారు. తాజాగా తక్కువ ధర కలిగిన మద్యాన్ని కొనుగోలు చేసి వాటిని ఎక్కువ రేటు ఉన్న సీసాలోకి పోసి విక్రయాలు జరుపుతున్నారు ఇద్దరు వ్యక్తులు. అంతేకాక మందుబాబులకు ఏమాత్రం అనుమానం రాకుండా మూతలకు సీల్ వేసి మరి విక్రయిస్తున్నారు. ఇలా ఓ ఇంట్లో గుట్టు చప్పుడు కాకుండా నిర్వహిస్తున్న కల్తీ మద్యం స్థావరంపై ఎక్సైజ్ అధికారులు దాడులు చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన ఏలూరు జిల్లాలో చోటుచేసుకుంది.దీనికి సంబంధించి జిల్లా ఎన్?ఫోర్స్?మెంట్ అడిషనల్ ఎక్సైజ్ సూపరిండెంట్ అజయ్‌కుమార్ సింగ్ తెలిపిన వివరాల ప్రకారం జంగారెడ్డిగూడెం మండలం పుట్లగట్లగూడెం గ్రామం వద్ద సిబ్బంది వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో వేగవరం గ్రామానికి చెందిన నూతి మధు అనే యువకుడు వద్ద మద్యం సీసాలు గుర్తించి అతడిని అదుపులోకి తీసుకున్నారు. అవి ఎక్కడివనే కోణంలో దర్యాప్తు చేయడంతో నకిలీ మద్యం రాకెట్ గుట్టు బయటపడింది.మధు ఇంట్లో తనిఖీలు చేయగా నిందితుడు కల్తీ మద్యం తయారు చేస్తున్నట్లు గుర్తించాం. అతడు తన తమ్ముడు సాయిరాంతో కలిసి లిక్కర్‌ను కల్తీ చేస్తున్నట్లు నిర్ధారించాం. ఇందుకోసం మధు తొలుత 100 రూపాయల విలువ గల మద్యం బాటిల్స్?ను కొనుగోలు చేశాడు. అందులో 30 ఎంఎల్ మద్యాన్ని 130 రూపాయల విలువైన ఓఏబీ బ్రాండ్‌కు చెందిన ఖాళీ మద్యం సీసాలోకి నింపి, మిగతాది నీళ్లు కలిపి విక్రయిస్తున్నాడు. అలాగే మందుబాబులకు ఎలాంటి అనుమానం రాకుండా సీసాలకు సీల్ కూడా వేసి అసలైన వాటిగా ఉండేలా తయారు చేస్తున్నాడు. ఇందుకు సంబంధించిన మూతలను విజయవాడకు చెందిన ఓ వ్యాపారి వద్ద నుంచి కొనుగోలు చేశాడు.కాగా నిందితులిద్దరని అదుపులోకి తీసుకున్నామని ఎన్‌ఫోర్స్‌మెంట్ అడిషనల్ ఎక్సైజ్ సూపరిండెంట్ అజయ్?కుమార్ సింగ్ తెలిపారు. వారి వద్ద నుంచి 219 మద్యం సీసాలు, సుమారు 19,500ల మూతలతో పాటు కొన్ని ఖాళీ సీసాలను స్వాధీనం చేస్తున్నట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న మద్యాన్ని ల్యాబ్?కి పంపించనున్నట్లు తెలిపారు. అందులో నీరు కలిపారా? లేదా ఇంకేమైనా కలిపారా? అనేది రిపోర్ట్‌లో తెలుస్తుందన్నారు.నిందితులకు మూతలు సప్లై చేసిన వ్యక్తి పరారీలో ఉన్నాడని అతడిని త్వరలోనే పట్టుకుంటామని అజయ్?కుమార్ సింగ్ చెప్పారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు. దీనిపై మరింత లోతుగా విచారణ జరుపుతున్నామని పేర్కొన్నారు. కల్తీ మద్యం విక్రయాలు ఎక్కడ జరిగినా వెంటనే తమకు సమాచారం అందించాలని అజయ్‌కుమార్ సింగ్ తెలిపారు.



# తెలంగాణకు వాయు'గండం

- పలు జిల్లాలకు అతిభారీ వర్ష సూచన
- ఐదు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు



**టి మీడియా, ఆగస్టు 19, హైదరాబాద్ బ్యూరో:**
తీవ్ర అల్పపీడన ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు తెలంగాణలోని పలు ప్రాంతాలు చిగురుటాకులా వణుకుతున్నాయి. వాగులు వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన ఈ అల్పపీడనం బలపడి వాయుగుండంగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఇది దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర తీరాల సమీపంలో మంగళవారం వాయుగుండంగా తీరాన్ని దాటే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ ప్రభావంతో ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కామారెడ్డి, నిజామాబాద్, మెదక్, నిర్మల్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.వాతావరణశాఖ ఐదు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేయగా, మిగతా అన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని సూచించింది. గంటకు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వెల్లడించింది.

**నాగార్జున సాగర్ 26 గేట్లు ఓపెన్**

భారీ వర్షాలతో నాగార్జున సాగర్ జలాశయానికి వరద ప్రవాహం పెరుగుతోంది. సాగర్ జలాశయం ఇన్‌ఫ్లో 3,71,044 క్యూసెక్కులు కాగా ఔట్‌ఫ్లో 3,98,204 క్యూసెక్కులుగా ఉంది. ప్రాజెక్టు 26 గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. 24 గేట్లను 10 అడుగులు ఎత్తగా, 2 గేట్లు 5 అడుగులు ఎత్తారు. పూర్తి స్థాయి నీటినిల్వ సామర్థ్యం 312.04 టీఎంసీలు కాగా ప్రస్తుతం 297.43 టీఎంసీలు ఉంది. మరోవైపు నిజామాబాద్? జిల్లాలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి భారీగా వరద వచ్చి చేరుతోంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 80.5 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 73.37 టీఎంసీల నిల్వ ఉంది. ప్రాజెక్టు 39 గేట్ల ద్వారా 2.32 లక్షల క్యూసెక్కుల నీటిని అధికారులు గోదావరి నదిలోకి విడుదల చేస్తున్నారు. కాకతీయ కాలువ ద్వారా 4,700 క్యూసెక్కులు దిగువకు విడుదల చేస్తుండాగా, ఇందిరమ్మ వరద కాలువ ద్వారా 18 వేల క్యూసెక్కుల నీటిని వదలుతున్నారు.

**ప్రాజెక్టులపై సాయంత్రం సమీక్ష :** భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. ప్రస్తుతం 37 అడుగులు దాటి ప్రవహిస్తుంది. నీటిమట్టం పెరగడంతో స్నాన ఘట్టాల వద్ద మెట్లు మునిగాయి. కల్యాణకట్ట వరకు వరద నీరు చేరడంతో స్నానాలకు వెళ్లవద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ఈరోజు సాయంత్రం 5 గంటలకు నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులు, ఇంజినీర్లతో వీడియో కాన్ఫరెన్స్? ద్వారా సమీక్ష నిర్వహించనున్నారు. జలాశయాల్లో నీటినిల్వలు, పంపింగ్, ఆయకట్టు ప్రణాళిక అంశాలపై చర్చించే అవకాశం ఉంది.

**నిలిచిన బొగ్గు ఉత్పత్తి :** పెద్దపల్లి జిల్లా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఏకధాటిగా కురుస్తున్న వర్షం కారణంగా సింగరేణి 4 ఉపరితల బొగ్గు గనుల్లో ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది. రోజుకు 40 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి ఆటంకం కలిగింది. ప్రాజెక్టు రోడ్లు బురదగా మారడంతో భారీ వాహనాలు ఎక్కడికక్కడ నిలిచాయి. ప్రాజెక్టుల్లో చేరిన వరద నీటిని బయటకు పంపేందుకు చర్యలు మోటార్లు ఏర్పాటు చేస్తున్నారు.

# యూరియా లొల్లి



**టి మీడియా,ఆగస్ట్ 19,ఆత్మకూరు:**
వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలోని జిల్లా పరపతి సహకార సంఘం కేంద్రం దగ్గర రైతులు 10 రోజుల నుంచి యూరియా కోసం పడిగాపు లు కాస్తున్న వారికి యూరియా అందకపోవడంతో బిజెపి మండలానికి సంబంధించిన బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మనోర్ గౌడ్ , మండల బిజెపి అధ్యక్షులు అశోక్ భూపాల్ , మండల కార్యదర్శి సాయికుమార్, అక్కడికి వెళ్లి రైతులను విచారించగా రోజుకు కేవలం కొన్నీ బస్తాల యూరియానే ఇస్తున్నారు గత 10 రోజుల నుంచి సొంత పనులు వదులుకొని అన్నం తినకుండా వర్షంలో తరుస్తూ చెప్పులు క్యూ లైన్ లో పెట్టి ఇక్కడే పడిగాపులు కాస్తున్న వారికి యూరియా ఇవ్వకపోవడంతో రైతులందరినీ రోడ్డు మీదకు తీసుకొచ్చి బిజెపి నాయకులు ధర్నా చేయటం జరిగింది రోడ్డుపై వాహనాలు ఎక్కడికి అక్కడ స్తంభించడంతో డిసిసిబి బ్యాంకు అధికారులు పోలీసు శాఖ వారు రావటంతో రైతులు యూరియా అందడం లేదని వారి బాధలు వెళ్ళబుచుకున్నారు ఎస్ నరేందర్ అధికారులతో మాట్లాడి మధ్యాహ్నం వరకు యూరియా వస్తుంది అని చెప్పారు. ప్రతి రైతుకు యూరియా అందిస్తాం అని డిసిసిబి బ్యాంకు అధికారులు చెప్పడంతో బిజెపి నాయకులు ధర్నాను విరమించారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు తెరిచి రైతులకు సరిపడా యూరియా అందించాలని బిజెపి మండల అధ్యక్షుడు అశోక్ భూపాల్ యాదవ్ డిమాండ్ చేశారు పాలమూరు జిల్లా నుంచి ముఖ్యమంత్రి మరియు మక్తల్ నియోజకవర్గం నుంచి మంత్రి వాకిటి శ్రీహరి ప్రాతినిత్యం వహిస్తున్నప్పటికి ఆత్మకూరులో రైతులు ఇబ్బందులు ఎదుర్కోవడాన్ని బిజెపి నాయకులు తీవ్రం తీవ్రంగా ఖండించారు కావున ఇప్పటికైనా రైతులకు సరైన సమయంలో యూరియా అందించకపోతే ధర్నాలు తీవ్ర రూపం చేస్తామని హెచ్చరించారు కార్యక్రమంలో ఆత్మకూరు మండల గ్రామాల రైతులు కురువ మల్లేష్, రాము నాయక్, తెద్యాన్ నాయక్, తెలుగు వెంకటన్న, గొల్ల చంద్రయ్య, పార్వతమ్మ, రాజు, చంద్రన్న తదితరులు పాల్గొన్నారు.



# ఎల్లంపల్లి ప్రాజెక్టుకు భారీగా వరద నీరు

- 35 గేట్లు ఎత్తి దిగువకు నీరు విడుదల

**టి మీడియా,ఆగస్ట్ 19, అంతర్గాం:**
అధిక వర్షాల కారణంగా పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు భారీగా వరదనీరు వచ్చి చేరుతుంది. ఎస్.ఆర్.ఎస్.పి ప్రాజెక్టు నుండి అధికంగా వరద నీరు రావటంతో ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో పెరిగింది. ఎస్.ఆర్.ఎస్.పి ప్రాజెక్టు నుండి అధికంగా 1,73,578 క్యూసెక్కుల వరద నీరు ప్రాజెక్టుకు వచ్చిచేరుతుంది.కడెం ప్రాజెక్టు నుండి 11 వేల క్యూసెక్కుల వరద నీరు, వర్షం ద్వారా 71 వేల క్యూసెక్కుల నీరు ప్రాజెక్టుకు చేరుతుంది. ఎల్లంపల్లి ప్రాజెక్టు ఇన్ ఫ్లో 2,55,707 క్యూసెక్కులు కాగా అధికారులు 35 గేట్లు తెరిచి 3,46,846 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టులో 16.7912 టీఎంసీల నీరు నిల్వ ఉంది. గోదావరి పరీవాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

# రాజన్నను దర్శించుకున్న కేసీఆర్ సతీమణి

**టి మీడియా,ఆగస్ట్ 19,వేములవాడ :**



సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయాన్ని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర రావు సతీమణి శోభ, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్కుమారుడు హిమాన్షు దర్శించుకున్నారు. ఆలయంలో వారికి అర్చకులు, అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. రాజన్నకు ప్రీతిపాత్రమైన కోడే మొక్కులు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయంలో గణపతికి, రాజరాజేశ్వర స్వామి వారికి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.దర్శనానంతరం ఆలయ అద్దాల మండపంలో రాజన్న ఆలయ విశ్రాంత స్థానాచార్యులు గోపన్నగారి శంకరయ్య ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు రమేష్ చంద్రగిరి శరత్, గోపన్నగారి చందు వేదొక్త ఆశీర్వచనం చేసి స్వామివారి శేష వస్త్రం కప్పి, స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. వారి వెంట బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు, వేములవాడ మున్సిపల్ మాజీ చైర్పర్సన్ రామతీర్థం మాధవి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిండు కుండను తలపిస్తున్నా పూజలు చేసిన గ్రామస్తులు

**టి మీడియా,ఆగస్ట్ 19,ఊట్కూర్:**



అల్పపీడన ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాలకు నారాయణపేట జిల్లాలోని ఊట్కూర్ పెద్ద చెరువుకు వరద నీరు చేరి నిండుకుండను తలపిస్తోంది. జిల్లాలోనే అత్యంత విస్తీర్ణం కలిగి 800 ఎకరాల ఆయకట్టుకు సాగునీరందించే సామర్థ్యం ఉన్న ఊట్కూర్ పెద్ద చెరువు పూర్తిస్థాయిలో నిండి మత్తడి దుంకుతోంది. మంగళవారం గ్రామస్తులు మేళ తాళాలతో పెద్ద చెరువువును సందర్శించి గంగా మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలుగు నీటిలో వరద పాయసం పోసి పాడి పంటలు, మత్స్య సంపదతో గ్రామం సుభిక్షంగా ఉండాలని గంగామాతను వేడుకున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎం.భాస్కర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు విగ్నేశ్వర్ రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు ఎం.భరత్ కుమార్, గ్రామ మత్స్యకారుల సహకార సంఘం అధ్యక్షులు వెంకట్రాములు, ప్రధాన కార్యదర్శి వసంత్ కుమార్, రవికుమార్, ఎం.అశోక్, కుంటిమారి రాఘవేందర్ నాయుడు, చాపలి రోషినప్ప, సూరం ప్రకాష్, ముద్దం రాము, తిరుపతి, ఊషప్ప, రామ్ చందర్, కుంటిమారి రాకేష్, గీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి జగదీష్ గౌడ్, అడ్వకేట్ భరత్ కుమార్ పాల్గొన్నారు.



# మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆర్థిక చేయూత

**టీ మీడియా, ఆగస్టు 19 ,పెబ్బేరు:**
పెబ్బేరు పట్టణం 1వ వార్డ్ కు చెందిన ద్యావరపల్లి లచ్చమ్మ (కంభాళాపురం లచ్చమ్మ ) స్వర్గస్తులైనారు.అట్టి విషయం తెలుసుకున్న బిఆర్ ఎస్ మాజీ మున్సిపల్ చైర్-పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయినాథ్ గారు వారి పార్థివ దేహనికి నివాళులర్పించి అంత్యక్రియల నిమిత్తం 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆ భగవంతున్ని ప్రార్థించారు.

# చెన్నం చెరువుని సందర్శించినమున్సిపల్ కమిషనర్

**టీ మీడియా, ఆగస్టు 19,మేడ్చల్:**



అధిక వర్షాలకు దుండిగల్ మున్సిపల్ పరిధిలో వున్న మల్లంపేటలోని చెన్నాం చెరువు అలుగు నుండి ప్రవాహం ఎక్కువగా రోడ్డు మీదకు రావడం వల్ల, మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్ నాయక్ , వెంటనే స్పందించి ప్రజలకు, రవాణాకు ఇబ్బంది కాకుండా జెసిపితో నీటి ప్రవాహం ఎక్కువగా పోయే విధంగా చర్యలు చేపట్టారు , అదేవిధంగా మున్సిపల్ పరిధిలో ఎక్కడైనా వర్షపు నీరు ఎక్కువగా నిల్వ ఉన్న , చెట్లు రోడ్డు అడ్డంగా విరిగిపడిపోయినా, పాత ఇల్లు కూలిపోయే పరిస్థితిలో ఉన్న, కరెంటు తీగలు, స్తంభాలు డేంజరస్ పరిస్థితిలో ఉన్న, మా మున్సిపల్ మూన్ సూన్ హెల్ప్ డెస్క్ నెంబర్ 7995824443, సంప్రదించగలరు, ఈ హెల్ప్ డెస్క్ అనేది 24/7 అందుబాటులో ఉంటుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ బి సురేందర్ నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన కొలన్ హన్మంత్ రెడ్డి

**టీ మీడియా, ఆగస్టు 19, మేడ్చల్:**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పలువురు పేదలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ చికిత్సకు సరిపడా స్థోమత లేక కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డిని సంప్రదించగా వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 60,000/- ముఖ్యమంత్రి సహాయనిధి ని మంజూరు చేయించి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 131 డివిజన్ కుత్బుల్లాపూర్ లోని ఎన్ టి ఆర్ నగర్ వాసులు కుర్వ రంగన్నకి రూ.36,500/-, 130 డివిజన్ సూరారం కాలనీ వాసులు ఆకుల డానియల్ కి రూ.25,000/-, 125 డివిజన్ గాజులరామారం వసూలు పి.నాగేష్ కి రూ.37,500/- మంజూరి పత్రాలను అందజేశారు. అనంతరం హన్మంతన్న మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని అలాగే అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫొటో గ్రాఫర్ల సేవలు వెలకట్టలేనివి

- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్

**టీ మీడియా,ఆగస్టు 19, పెబ్బేరు :"**



ఎబ్బేరు సమాజంలో ఫొటో గ్రాఫర్ల సేవలు వెలకట్టలేనివని వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ అన్నారు మంగళవారం అంతర్జాతీయ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భగా వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపాలిటీలోని సుభాష్ చౌరస్తాలో సీనియర్ ఫోటో గ్రాఫర్లను ఘనంగా సన్మానించారు అనంతరం ఆయన మాట్లాడుతూ కరోనా సమయంలో వారి సేవలను మాటల్లో వర్ణించలేనని తెలిపారు. క్రిమినల్స్‌ను పట్టుకోవడంలోనూ ఫోటోగ్రాఫర్లు తీసిన ఫోటో తోటే సాధ్యమన్నారు ఈ కార్యక్రమంలో భాను ప్రకాష్ రెడ్డి మాలపల్లె మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ ఫోటోగ్రాఫర్ల సంఘం అధ్యక్షులు అజంత వెంకటన్న సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి

- ఎంవీ రమణ

**టి మీడియా, ఆగస్టు 19,హనుమకొండ :**



దేశంలో 8 నెలల నుంచి మధ్యభారతంలో జరుగుతున్న మానవ హననాన్ని నిలిపివేసి వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం కాల్పుల విరమణను ప్రకటించాలని, ఇదివరకే కాల్పుల విరమణ ప్రకటించిన మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని తెలంగాణ పూర్వ విప్లవ విద్యార్థుల వేదిక కోకన్వీనర్ ఎంవీ రమణ డిమాండ్ చేశారు. మంగళవారం హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పౌరసమాజం, రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, మేధావులు ఉమ్మడిగా శాంతి చర్చలను కోరుతున్నాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దీనిపై ఆలోచన చేయాలన్నారు.పీసా చట్టం, 1/70 యాక్ట్ భారత రాజ్యాంగంలోని 5వ, 6వ షెడ్యూలు అమలు చేయాలన్నారు. రాజ్యాంగంలోని 21వ ఆర్టికల్ ప్రకారం ఆదివాసులు జీవించే హక్కును కాపాడాలని వివిధ హక్కుల సంఘాలు, ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నాయని పేర్కొన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం కాల్పుల విమరణ ఒప్పందం చేసుకొని శాంతి చర్చలు అమలు జరపాలని కోరారు. ఈ సమావేశంలో ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ, భరద్వాజ్, డాక్టర్ ఎం.శంకర్‌నారాయణ, లాల్‌నీల్, డాక్టర్ ఎం.వెంగల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పొంగుతున్న కృష్ణమ్మ

- విపత్తు నిర్వహణ సంస్థ హెచ్చరికలు
- గోదావరిలోనూ పెరిగిన వరద తాకిడి



**టి మీడియా,ఆగస్ట్ 19 ,విజయవాడ :**
ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో కృష్ణా నదికి వరద ప్రవాహం పెరుగుతోంది. ప్రకాశం బ్యారేజీ వద్ద కృష్ణమ్మ ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. మధ్యాహ్నంలోపు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉంది. ప్రకాశం బ్యారేజ్‌కి భారీగా వరద వస్తోంది. బ్యారేజీకి 3.91 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం వస్తుండగా దాన్ని కిందకి వదులుతున్నారు. బ్యారేజీ వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ప్రకాశం బ్యారేజ్ ఒక గేటు మూసి, 69 గేట్ల నుంచి పూర్తిస్థాయిలో నీటిని విడుదల చేస్తున్నారు. సాయంత్రం లేదా రేపటికి 6 లక్షల క్యూసెక్కులు చేరే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. కృష్ణా నదీ పరివాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు ఆదేశించారు.లంక గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తు నిర్వహణ సంస్థ హెచ్చరికలు జారీ చేసింది. వాగులు, కాలువలు దాటే ప్రయత్నం చేయరాదని పేర్కొంది. ప్రభావిత జిల్లాల యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని తెలిపింది. ఈ మేరకు విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ ఆదేశాలు జారీ చేశారు.మరోవైపు జూరాల, సుంకేశుల ప్రాజెక్టుల నుంచి శ్రీశైలం ప్రాజెక్టుకు క్రమంగా వరద ప్రవాహం పెరుగుతోంది. ప్రాజెక్టు ఇన్‌ఫ్లో 3,38,218 క్యూసెక్కులు కాగా ఔట్‌ఫ్లో 4,00,158 క్యూసెక్కులుగా ఉంది. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి 30 వేల క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 30,153 క్యూసెక్కులు, 10 స్పిల్ వే గేట్ల ద్వారా 3,04,690 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 881.70 అడుగుల నీటి మట్టం ఉంది.

## గలగలా పారుతున్న గోదారి

గోదావరిలోనూ వరద తాకిడి పెరిగింది. రాజమహేంద్రవరం వద్ద నది ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. ధవళేశ్వరం వద్ద 10.5 అడుగుల నీటి మట్టం నమోదైంది. డెల్టా కాల్వలకు 2,100 క్యూసెక్కులు, సముద్రంలోకి 8.23 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. భద్రాచలం వద్ద గోదావరి ఉద్ధృతి పెరిగింది. అక్కడ నీటిమట్టం 37.3 అడుగులకు చేరింది. మరోవైపు శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు వరద కొనసాగుతోంది. ప్రాజెక్టు ఇన్‌ఫ్లో 1.45 లక్షల క్యూసెక్కులు కాగా ఔట్ ఫ్లో 2 లక్షల క్యూసెక్కులుగా ఉంది. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 1091 అడుగులకు గానూ ప్రస్తుతం 1089 అడుగుల నీటిమట్టం ఉంది. పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 80.5 టీఎంసీలకు గానూ ప్రస్తుతం 73.37 టీఎంసీల నీరు ఉంది. ప్రధాన గేట్ల ద్వారా 1.73 లోల క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి విడుదల చేస్తున్నారు.

# ప్రతి విషయాన్ని రికార్డ్స్‌లో నమోదు చేయాలి

- ఎస్పీ నర్సింహా

**టి మీడియా, ఆగస్టు 19,పెన్‌పహాడ్ :**



ప్రజా ఫిర్యాదులకు ప్రాధాన్యం ఇస్తూ ప్రతి విషయాన్ని రికార్డ్స్‌లో నమోదు చేయాలని సూర్యాపేట ఎస్పీ కె.నర్సింహా పోలీస్ సిబ్బందికి సూచించారు. మంగళవారం పెన్‌పహాడ్ పోలీస్ స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా కవాతు సిబ్బందిలో సమన్వయం పరిశీలించారు. స్టేషన్‌లో రికార్డులను పరిశీలించడంతో పాటు సిబ్బంది పనితీరు, కేసుల పురోగతి వివరాలను ఎస్ఐని అడిగి తెలుసుకున్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని రౌడీ షిటర్స్, సమస్యలు సృష్టించే అవకాశం ఉన్న వ్యక్తులపై నిఘా ఉంచాలన్నారు. స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో రాత్రి వేళల్లో పెట్రోలింగ్, తనిఖీలు నిరంతరం చేయాలన్నారు. పెండింగ్ ఉండకుండా ప్రణాళిక ప్రకారం పని చేయాలన్నారు. మహిళా కేసుల్లో ప్రణాళిక ప్రకారం పని చేయాలని సూచించారు.

# మృతురాలి కుటుంబానికి మేఘన్న చేయూత

**టీ మీడియా ,ఆగస్టు 19 ,పెబ్బేరు:**



పెబ్బేరు మండల పరిధిలోని బూడిదపాడు గ్రామానికి చెందిన గూడెం గోవిందమ్మ అనారోగ్యంతో ఆదివారం మరణించారు.ఈ విషయాన్ని బూడిదపాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ దృష్టికి తీసుకురాగా వెంటనే వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి దృష్టికి తీసుకుపోగా మేఘన్న చేయూత సహాయం ద్వారా మృతురాలి కుటుంబానికి రూ,5000 వేల ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్ రెడ్డి, తిరుపతయ్య మండ్ల ఆంజనేయులు మండ్ల శంకర్ చేతుల మీదగా అందజేశారు.

# ఫోటోగ్రాఫర్లను ప్రభుత్వం ఆదుకోవాలి

**టీ మీడియా ,ఆగస్టు 19, ఆత్మకూరు:**



ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఆత్మకూరు యూనియన్ ఫోటోగ్రాఫర్స్ లూయిస్ డాగూరే చిత్రపటానికి పూలమాలవేసి ఆయనకు నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు మన్యం , ఉపాధ్యక్షులు. శ్రీను, రాజశేఖర్ . కోశాధికారి ప్రేమ్ శ్రీనివాసులు, అనిల్, ప్రసాద్, వెంకట్, నరసింహ, రంజిత్, తిరుపతి, రాము, తదితరులు ఫోటోగ్రాఫర్లు పాల్గొనడం జరిగింది. ఫోటోగ్రాఫర్స్ ఐక్యత వర్ధిల్లాలి అని నినాదాలు ఇచ్చారు. అధ్యక్షుడు మన్యం మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్లకు బ్యాంకులు రుణాలు ఇవ్వాలని, కమ్యూనిటీ హాల్ నిర్మించాలని, ఆయన కోరారు.

# గవర్నర్ చేతుల మీదుగా పీహెచ్ డి పట్టా

**టీ మీడియా,ఆగష్టు19, ఎండపల్లి:**



రాజారాంపల్లి గ్రామానికి చెందిన బండ మల్లేశ్వరి రాజేశం ల కుమారుడు,బండ నరేష్ గవర్నర్ చేతుల మీదుగా పీహెచ్ డి పట్టా పొందారు. 108 సంవత్సరాల చరిత్ర కలిగిన ఉస్మానియా విశ్వవిద్యాలయంలో కామర్స్ డిపార్ట్మెంట్ లో పీహెచ్ డి పూర్తి చేసిన నరేష్ మంగళవారం జరిగిన 84 వ స్నాతకోత్సవములో రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణుదేవ్ వర్మ చేతులమీదుగాతీసుకున్నారు.ఈ సందర్భంగా గ్రామస్థులు మండల నాయకులుపలువురు నరేష్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.





# ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం...

**టీ మీడియా,ఆగష్టు 19, రామగుండం ప్రతినిధి :**
వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మంగళ వారం రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో ప్రశాంత్ నగర్ లోని ప్రజా మరుగు దొడ్ల ఆవరణ లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు. ఫైవ్ ఇంక్ లైన్ లో తడి చెత్త పొడి చెత్త వేరు చేయడంపై పై అవగాహన కల్పించారు.పారిశుధ్యం పై మరింత అవగాహన పెంపొంది%శీ%చడానికి వాల్ పెయింటింగ్స్ చిత్రించారు. నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి పర్యవేక్షించగా ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్,ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్,మెప్మా సి ఓ శ్వేత,వార్డు అధికారులు,జవాన్లు,ఆర్ పి లు,స్వశక్తి మహిళలు పాల్గొన్నారు.

# జూరాల 38 గేట్లు తెరచిన అధికారులు

**టీ మీడియా ఆగస్టు 19, ఆత్మకూరు:**



వనపర్తి జిల్లా అమరచింత మండలం జూరాల ప్రాజెక్ట్ పెరుగుతున్న భారీ వరద వస్తున్నట్టు ప్రాజెక్టు అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రాజెక్టులోని 38 గేట్లు ఎత్తి దిగువకు 2 లక్షల 75 వేల106 క్యూసెక్కుల నీరు విడుదల విడుదల చేస్తున్నట్టు తెలిపారు. 38 గేట్లు ద్వారా ఓపెన్ చేసి దిగువకు శ్రీశైలము వైపు విడుదల చేసిన అధికారులు, కర్ణాటక నుండి ఇన్ ఫ్లో 2,45,000 క్యూసెక్కులు ఔట్ ఫ్లో 2,75,106 క్యూసెక్కులు దిగువకు వదులుతున్నారు.ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 318.516 మీటర్లు, ప్రాజెక్టు ప్రస్తుత నీటి సామర్థ్యం 317,550మీటర్లు,ఎగువ జూరాల జల విద్యుత్ కేంద్రాలలో 6 యూనిట్లలో ఉత్పత్తి అవుతుంది, దిగువ జూరాల జల ఉత్పత్తి 6 జరుగుతున్నాయి.

# ఎల్లంపల్లి రిజర్వాయర్ను పరిశీలించిన కలెక్టర్

- నీటి నిర్వహణ పకడ్బందీగా ఉండాలి


**టీ మీడియా,ఆగస్టు 19, రామగుండం ప్రతినిధి :**

ఎల్లంపల్లి రిజర్వాయర్ లో నీటి నిర్వహణ పకడ్బందీగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అంతర్గాం లోని ఎల్లంపల్లి రిజర్వాయర్ ను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎల్లంపల్లి రిజర్వాయర్ లో ఉన్న నీటి నిల్వ ఎంత ఉంది,ఇన్ ఫ్లో ఎంత ఉంది,ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం ఎంత,వంటి వివరాలను నీటిపారుదల శాఖ అధికారుల నుంచి ఆరా తీశారు.ప్రస్తుతం 35 గేట్ల ద్వారా ఎల్లంపల్లి నుంచి దిగువకు వరద విడుదల చేస్తున్నామని అధికారులు తెలిపారు.ఎస్సారెస్పీ, కడెం ప్రాజెక్టు నుంచి భారీ ఎత్తున వరద వస్తున్నందున ఎల్లంపల్లి దిగువకు నీరు విడుదల చేస్తున్నామని,ప్రాజెక్టు దిగువన గోదావరి నది పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పశువుల కాపర్లు,గొర్రెల కాపర్లు,చేపలు పట్టేవారు రైతులు సామాన్య ప్రజలు నది దాటే ప్రయత్నం చేయవద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.ప్రాజెక్టులో నీటి నిల్వ పకడ్బందీగా నిర్వహించాలని,ఎగువ నుంచి వస్తున్న వరద ఆధారంగా ఎప్పటికప్పుడు దిగువకు నీరు విడుదల చేయాలని కలెక్టర్ సూచించారు.డ్యాం గేట్లను పరిశీలించి వాటి నిర్వహణను పర్యవేక్షించారు.నీటి విడుదల అంశాలు రెగ్యులర్ గా ప్రెస్ కు విడుదల చేయాలని కలెక్టర్ ప్రాజెక్ట్ అధికారులకు సూచించారు.భారీ వర్షాల నేపథ్యంలో నీటిపారుదల శాఖ అధికారులు,రెవెన్యూ పోలీస్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు నీటిమట్టం అంచనా వేస్తూ జాగ్రత్తగా ఉండాలని ఆదేశించారు.



అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి రామగుండం మండలం లోని ముంపు ప్రాంతం మల్కాపూర్ గ్రామంలో పర్యటించి,లోతట్టు ప్రాంతాలలో నీరు ఒకే చోట నిల్వకుండా చర్యలు తీసుకోవాలని, అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సీఈ సుధాకర్ రెడ్డి,ఎస్.ఈ.సత్యనారాయణ,డీఈ బుచ్చి బాబు,శరత్ బాబు,తహసిల్దార్ ఈశ్వర్, ఈ ఈ రామన్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు





## ఆలయానికి నా సేవలు అందిస్తా

- ఇ అండ్ ఎం సత్యనారాయణ

**టీ మీడియా, ఆగస్టు 19, రామకృష్ణాపూర్**

బీక్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ లోని శ్రీశ్రీశ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం సింగరేణి ఇ అండ్ ఎం డైరెక్టర్ గా పనిచేస్తున్న సత్యనారాయణ ఈనెల ఉద్యోగ విరమణ చేయబోతున్న సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు సత్యనారాయణ దంపతులకు పూలమాల వేసి, ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధిలో కమిటి సభ్యులు చేసిన కృషి అభినందనీయమన్నారు. దేవాలయంతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఉద్యోగ విరమణ అయినప్పటికీ ఆలయ అభివృద్ధిలో అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ జిఎం ఎం.శ్రీనివాస్ దంపతులు,ఆలయ కమిటీ సభ్యులు వెంకటేశ్వరరావు, కోటేశ్వరరావు,వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, కృష్ణ,కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## గోతుల మయం.. ప్రయాణం భయం..

- అవస్థలు పడుతున్న వాహనచోదకులు

**టీ మీడియా, ఆగస్టు 19 ,ఆత్మకూరు :**



ఆత్మకూరు మున్సిపాలిటీల్లోని కోట్లు ఖర్చు చేసిన అసంతృప్తిగా రోడ్డు విస్తరణ మిగిలిపోవడంతో అసంతృప్తిని వ్యక్తం చేస్తున్న ప్రజలు.పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. ఎక్కడిక క్కడ నూతుల్లాంటి గోతులు పడినా పట్టించుకునేవారు కరు వయ్యారు. ఆత్మకూర్ గాంధీ చౌక్ నుంచి బస్టాండ్ పోలీస్ స్టేషన్ మెయిన్ రోడ్డుపై గోతుల్లో చేరిన వర్షపు నీరు పట్టణాల్లో పలు చోట్ల అస్తవ్యస్తంగా మారాయి. రోడ్ విస్తరణ భాగంలో డివైడర్ ఏర్పాటు చేసిన రోడ్డు మరుమతులు చేపట్టకపోవడంతో గోతుల మయం. రహదారులు ఏర్పడ్డాయి పట్టణాల్లోని పలు రహదారులు పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. ఎక్కడిక క్కడ నూతుల్లాంటి గోతులు పడినా పట్టించుకునేవారు కరు వయ్యారు. ఫలితంగా వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆత్మకూర్ మునిసిపాలిటీ ఆర్టీసీ బస్టాండ్ పోలీస్ స్టేషన్ సమీపంలో మెయిన్ రోడ్డు గోతులమయంగా మారింది. ప్రధాన రహదారి కావడంతో చిన్నపాటి వర్షం పడినా ఆ గోతుల్లో నీరు చేరి చెరువును తల పిస్తుంటాయి. ఇది గుర్తించలేని వాహ నచోదకులు చిన్న చిన్న ప్రమాదాలకు గురవుతున్నారు. రాత్రి వేళల్లో ఈ రహదారిలో ప్రయాణం సాహసమేనని అంటున్నారు.. కోట్ల ప్రజాధనం వృధానే అంటున్నారు. మంత్రి నియోజకవర్గంలో ఉన్న ఈ మున్సిపాలిటీలోని రోడ్లను త్వరగా వేసి వాహనదారుల అవస్థలు తీర్చాలని ప్రజలు కోరుతున్నారు.

## కడెం ప్రాజెక్టు ను పరిశీలించిన మంత్రి జూపల్లి

**భారీ వర్షాలపై అప్రమత్తం**

**టీ మీడియా ,ఆగస్టు 19,చిన్నం భావి:**

జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కడెం ప్రాజెక్టును ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు మంగళవారం సందర్శించారు. ప్రాజెక్టులోకి వస్తున్న వరదనీటి ఇన్ఫ్లో, అవుట్ఫ్లోపై ఇంజనీరింగ్ అధికారుల నుంచి వివరాలు సేకరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, భారీ వర్షాలు నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రాజెక్టు వద్ద ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా ఇప్పటికే 9 కోట్ల రూపాయల నిధులతో మరమ్మతు పనులు పూర్తిచేశామని వెల్లడించారు.బి బివర్షాల ప్రభావంతో లోతట్టు ప్రాంతాలు, గ్రామాల్లో రహదారులు దెబ్బతిన్నాయని, రవాణా సౌకర్యాన్ని మెరుగుపరచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. భారీ వరదల కారణంగా పంట పొలాలు, నివాస గృహాలు, రహదారులు నష్టపోయాయని మంత్రి పేర్కొన్నారు. వర్షాలు తగ్గిన అనంతరం సంబంధిత శాఖలు సర్వే చేసి, నష్టాన్ని అంచనా వేసి, ప్రభుత్వానికి నివేదిక పంపుతాయని, అనంతరం బాధితులకు ఆర్థిక సాయం అందజేస్తామని హామీ ఇచ్చారు.వరద నీటిలో కొట్టుకుపోయిన ఒక మత్స్యకారుని కోసం గాలింపు చర్యలు జరుగుతున్నాయని, ఆ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని మంత్రి అన్నారు. కడెం ప్రాజెక్టు పరిసర ప్రాంతాల్లో టూరిజం అభివృద్ధిపై దృష్టి పెట్టి, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే చర్యలు చేపడతామని వెల్లడించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు సమాచారం అందించాలని, అవసరమైన సహాయక చర్యలు వెంటనే చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. వాగులు, నదులు, ప్రాజెక్టు లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు..ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా ఎస్పీ జానకి షర్మిల,ఎమ్మెల్సీ దండేవిట్టలా?నాపూర్ ఎమ్మెల్యే వెద్మ బొజ్జు పటేల్, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్‌బి బికుమార్, ఆర్డీఓ రత్నాకళ్యాణి, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.





## దేవాలయాల ఆభరణాల దొంగ

- పట్టుకొన్న పోలీసులు

**టీ మీడియా ఆగస్టు 19 చిన్నచింతకుంట :**

మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ సర్కిల్ పరిధిలోని సిసి కుంట పోలీస్ స్టేషన్, చిన్న చింతకుంట గ్రామంలోని గంగా భవాని దేవాలయం తాళం పగలగొట్టి వెండి ఆభరణాలు దొంగలించిన కేసులో ఉదయం అమ్మాపూర్ గ్రామం వద్ద పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, సీసీటీవి ఫుటేజ్‌లో కనిపించిన అనుమానితుడు గుర్తించి స్టేషన్‌కు తరలించి విచారించగా, నిందితుడు నేరాన్ని ఒప్పుకున్నాడు. నిందితుడి వద్ద నుంచి రూ. 3,96,200/- నగదు, 2 మోటార్ సైకిళ్లు, మరియు ఇతర ఆధారాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు మహబూబ్‌నగర్ మరియు వనపర్తి జిల్లాల్లోని పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో చేసిన 08 దేవాలయ దొంగతనాల్లో తన ప్రమేయాన్ని అంగీకరించాడు. 1.మద్దూర్ (చిన్న చింతకుంట మండలం)2.మణిగిల్ల, వెల్టూర్ (పెద్దమందడి మండలం %-% 2 కేసులు)3.అమరవాయి (మనోపహాడ్ మండలం)4.షాబాద్, సాతర్ల (ఇటిక్యాల్ మండలం %-% 2 కేసులు)5.వైశాఖాపూర్ (పెబ్బేర్ మండలం)6.చెర్లపల లో దొంగలను పట్టుకొని కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

## యూరియా కొరత లేకుండా చూడండి

- మాజీ మంత్రినిరంజన్ రెడ్డి


**టీ మీడియా ,ఆగస్టు 19,జోగులాంబ గద్వాల :**




జోగులాంబ గద్వాల జిల్లాలోని రైతులకు ఎటువంటి యూరియా కొరత లేకుండా చూడాలని మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి కలెక్టర్ సంతోష్‌ను కోరారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో మాజీ మంత్రి జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్‌ని కలిసి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ.. గత సంవత్సరం నివేదిక ఆధారంగా ప్రభుత్వం ఈ సంవత్సరం వానాకాలం పంటకు సంబంధించి 15 వేల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించిందని అయితే రైతులు ఇప్పటివరకు 14900 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసి వినియోగించుకున్నారని ఈ సందర్భంగా కలెక్టర్‌కు గుర్తు చేశారు. ఇంకా పదివేల మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు అత్యవసరమని చెప్పారు.జూరాల గేట్లకు సంబంధించి రోప్‌లు తెగి గేట్లకు ప్రమాదం పొంచి ఉన్నా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆరోపించారు. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ప్రాజెక్టు పరిశీలన చేసి ఇందుకు కావలసిన ప్రతిపాదనలు పంపాలని అధికారుల ఆదేశించారని చెప్పారు. అధికారులు వీటి మరమ్మతుల కొరకు సుమారు నాలుగు కోట్ల అవసరమవుతుందని ప్రతిపాదనలు పంపి రెండు నెలలు కావస్తున్న ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేదన్నారు. జూరాల ప్రాజెక్టుకు వరద వస్తున్న పూర్తి స్థాయిలో ర్యాలంపాడు సంఘాల తాటికుంట, నాగర్ దొడ్డి తదితర రిజర్వాయర్లు నింపడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. రాష్ట్రంలో అన్ని నదులు పొంగిపొర్లుతున్న రాష్ట్ర ప్రభుత్వానికి ప్రాజెక్టులు, చెరువులు, కుంటలు నింపాలన్న ధ్యాస లేదన్నారు. వ్యవసాయ రంగంలో దేశమంతా తెలంగాణ వైపు చూసే విధంగా కేసీఆర్ ప్రభుత్వం పని చేస్తే నేటి ప్రభుత్వం రైతులను బజారున పడేసిందన్నారు. రైతులకు భరోసా కల్పించడంలో ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రైతులకు యూరియా కొరత లేకుండా, జూరాల గేట్లు మరమ్మత్తు తదితరులు చేపట్టాలని లేనిపక్షంలో తమ పార్టీ ఆధ్వర్యంలో రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. మాజీ మంత్రి వెంట గద్వాల బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు బాస హనుమంతు నాయుడు తదితరులు ఉన్నారు.

## మాజీఎంపీ రంజిత్ రెడ్డి ఇంట్లో ఐటీ సోదాలు.

**టీ మీడియా ,ఆగస్టు 19,హైదరాబాద్:** చేవెళ్ల మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి ఇంట్లో ఐటీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. ఆయన నివాసంతోపాటు కార్యాలయాల్లో కూడా గాలిస్తున్నారు. మరోవైపు డీఎస్ఆర్ గ్రూప్ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీలో కూడా అధికారులు సోదాలు చేస్తున్నారు. కంపెనీ టాక్స్ చెల్లింపులలో భారీగా అవకతవకలు జరిగినట్లు సమాచారం రావడంతో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు అధికారలు తెలిపారు.డీఎస్ఆర్ గ్రూప్ కన్‌స్ట్రక్షన్స్‌తోపాటు డీఎస్ఆర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్, డీఎస్ఆర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కంపెనీల్లో మంగళవారం ఉదయం నుంచి ఐటీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. కంపెనీ ఎంపీ సుధాకర్‌రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రభాకర్ ఇండ్లలో తనిఖీలు చేస్తున్నారు. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఎస్ఆర్ నగర్, సురారంతోపాటు ఏకకాలంలో 10 చోట్ల సోదాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. గడిచిన ఐదేండ్ల పన్నుల చెల్లింపులపై కంపెనీ యాజమాన్యాన్ని అధికారులు ఆరా తీస్తున్నారు. మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి డీఎస్ఆర్ గ్రూప్‌లో భాగస్వామిగా ఉన్నారు.





## ఒకటో తరగతి విద్యార్థిని చితకబాదిన టీచర్

**టీ మీడియా ,ఆగస్టు 19,హైదరాబాద్:** ఒక బుక్ అడిగితే మరొక బుక్ ఇచ్చాడని ఓ టీచర్ ఆగ్రహానికి గురైంది. ఒకటో తరగతి విద్యార్థి అని కూడా చూడకుండా బాలుడిపై క్రూరంగా ప్రవర్తించింది. వీపుపై వాతలు వచ్చేలా కొట్టింది. హైదరాబాద్‌లోని ఎర్రగడ్డ ది మోడల్ సిటీ హైస్కూల్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళ్తే.. హైదరాబాద్ ఎర్రగడ్డలోని గౌతమపురి కాలనీలోని ది మోడల్ సిటీ హైస్కూల్‌లో మహమ్మద్ రియాజ్ ఖాన్ అనే విద్యార్థి ఒకటో తరగతి చదువుతున్నాడు. అయితే క్లాస్ చెప్పేటప్పుడు టీచర్ తబుస్సుమ్ బేగం మహమ్మద్ రియాజ్ ఖాన్‌ను బుక్ అడిగింది. కానీ అడిగిన బుక్‌కు బదులుగా రియాజ్ ఖాన్ వేరే బుక్ ఇచ్చాడు. దీంతో తుబుస్సుమ్ బేగం ఆగ్రహానికి గురైంది. చిన్నారి వీపుపై వాతలు వచ్చేలా కొట్టింది.ఇంటికి వెళ్లిన తర్వాత రియాజ్ ఖాన్ తల్లిదండ్రులకు చెప్పడంతో వారు ఆగ్రహానికి గురయ్యాడు. వెంటనే బోరబండ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అయితే సదరు స్కూల్ కాంగ్రెస్ నాయకుడు ఇలియాస్‌ది కావడంతో చర్యలు తీసుకోవడానికి పోలీసులు వెనకాడుతున్నట్లు తెలుస్తోంది.

## కేబుల్ వైర్లు సరిచేయకుంటే తొలగింపే..

- ఎన్పీడీసీఎల్ సీఎండీ వార్నింగ్

**టీ మీడియా ,ఆగస్టు 19,హన్మకొండ :**



విద్యుత్ స్తంభాలకు అస్తవ్యస్తంగా ఉన్న కేబుల్ వైర్లను నిర్వాహకులు నిర్దేశించిన విధంగా సరిచేసుకోనట్లయితే తొలగించాలని ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి ఎస్ఈలను ఆదేశించారు. హన్మకొండలోని విద్యుత్ భవన్ నుంచి అన్ని సర్కిళ్ల ఎస్ఈలు, డీఈలు, డీఈ(టెక్నికల్)లతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. విద్యుత్ స్తంభాలకు అస్తవ్యస్తంగా వేలాడుతూ ప్రమాదాలకు కారణమవుతున్న కేబుల్ వైర్లను నిర్వాహకులు సరిచేయకుంటే తొలగించాలన్నారు. వినాయక చవితి, దుర్గామాత నవరాత్రోత్సవాల సందర్భంగా తయారీ కేంద్రాల నుంచి మండపాలకుఎత్తయిన విగ్రహాల తరలింపు, నిమజ్జన శోభాయాత్రలో ఇబ్బందులు లేకుండా లైన్ల క్లియరెన్స్ చేపట్టి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా వినాయక నిమజ్జన రూట్లను ముందస్తుగా తనిఖీ చేసి క్లియరెన్స్ ఉండేలా ఇప్పటి నుంచే తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. వినాయక మండపాల నిర్వాహకులకు విద్యుత్ విషయంలో జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. క్షేత్ర స్థాయిలో సమష్టిగా సమన్వయంతో పనిచేస్తూ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.



## ల్యాండ్ రిజిస్ట్రేషన్ కోసం లంచం

- ఏసీబీకి చిక్కిన ఇద్దరు అధికారులు

**టీ మీడియా ,ఆగస్టు 19,ఆమనగల్ :**

ఏసీబీ దాడులు చేసి ఎంతో మంది అవినీతి అధికారులను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుంటున్నా రాష్ట్రంలో అవినీతికి మాత్రం తెరపడటంలేదు. నిత్యం ఎక్కడో ఒకచోట లంచాల పర్వం కొనసాగుతూనే ఉంది. తాజాగా రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండలంలో ఇద్దరు అవినీతి అధికారులు ఏసీబీకి పట్టుబడ్డారు.ఆమనగల్ మండల రెవెన్యూ అధికారి చింతకింది లలిత, మండల సర్వేయర్ కోట రవి లంచం డిమాండ్ చేయడంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. తన అమ్మమ్మ పేరు మీద ఉన్న భూమిని తన పేరు మీదకు రిజిస్ట్రేషన్ చేయడానికి, రికార్డుల్లో కొన్ని కరెక్షన్స్ చేయడానికి తహసీల్దార్, సర్వేయర్ చెరొక రూ.50 ఇవ్వాలని డిమాండ్ చేశారని ఫిర్యాదుదారు తన ఫిర్యాదులో పేర్కొన్నారు.దాంతో హైదరాబాద్ నగర రేంజ్ రెండో యూనిట్‌కు చెందిన అధికారులు రంగంలోకి దిగారు. సర్వేయర్ ఫిర్యాదుదారు నుంచి రూ.50 వేలు తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియను మొదలుపెట్టడం కోసం తహసీల్దార్ లలిత అప్పటికే రూ.50 వేలు లంచం తీసుకున్నట్లు గుర్తించారు. నిందితులిద్దరినీ ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు.ఈ మేరకు తెలంగాణ అవినీతి నిరోధక విభాగం ప్రజాసంబంధాల అధికారి పేరుతో ఒక ప్రకటన విడుదల చేశారు. ఎవరైనా ప్రభుత్వ అధికారి లంచం కోసం డిమాండ్ చేస్తే ప్రజలు 1064 నెంబర్‌కు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అదేవిధంగా వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విట్టర్ ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.

## ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుకు కేంద్రమంత్రివర్గం ఆమోదం

**టి మీడియా, ఆగస్టు 19,ఢిల్లీ :** ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర కేబినెట్ పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. బెట్టింగ్ యాప్‌లను నియంత్రించడమే లక్ష్యంగా తీసుకువచ్చిన ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుకు కేంద్రమంత్రివర్గం ఆమోదించింది. దీనిని బుధవారం లోక్?సభ ముందుకు తీసుకువచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. గత కొన్ని నెలలుగా ఆన్‌లైన్ మోసాలు పెరుగుతుడడం, వీటికి ప్రచారం చేస్తున్న సెలెబ్రిటీలను దర్యాప్తు సంస్థలు విచారిస్తున్న క్రమంలోనే కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది.ఈ ఆన్?లైన్? గేమింగ్? బిల్లు ప్రకారం ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్‌పై జరిమానా, నిబంధనలతో పాటు వీటికి ప్రచారం చేసేవారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోనేలా రూల్స్ తీసుకురానున్నారు. ముఖ్యంగా వీటిపై 40 శాతం జీఎస్?టీ విధించే అవకాశం ఉంది. 2023 అక్టోబర్‌లో బెట్టింగ్ యాప్స్‌పై 28శాతం జీఎస్?టీ విధించారు. ఆ తర్వాత 2024-25 ఆర్థిక సంవత్సరం నుంచి వీటిపై 30శాతం పన్ను విధిస్తున్నారు. ఇంకా గుర్తింపు పొందని అక్రమ సైట్లను బ్లాక్? చేసే అధికారాన్ని దర్యాప్తు సంస్థలకు అప్పగించింది.ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుతో పాటు రాజస్థాన్‌లోని కోటాలో కొత్త విమానాశ్రయం నిర్మాణానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ మేరకు కేబినెట్ నిర్ణయాలను కేంద్ర అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వివరించారు. గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి అయ్యే రూ. 1507కోట్ల నిధులను ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా అందజేస్తుందని కేంద్రమంత్రి అశ్వినీవైష్ణవ్ తెలిపారు. ఈ విమానాశ్రయంతో ప్రాంతీయంగా కనెక్టివిటీ పెరగటంతోపాటు స్థానిక ఆర్థిక వ్యవస్థకు ప్రోత్సాహం లభిస్తుందని చెప్పారు. ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లో రూ. 8307కోట్ల వ్యయంతో చేపట్టే 6 లేన్ల క్యాపిటల్ రీజియన్ రింగ్ రోడ్డు నిర్మాణానికి కేంద్ర మంత్రివర్గం పచ్చజెండా ఊపిందని వెల్లడించారు. కటక్, భువనేశ్వర్, ఖోర్ధా నుంచి వాణిజ్య వాహనాల రద్దీని మళ్లించటం ద్వారా ఒడిశాతోపాటు ఇతర తూర్పు రాష్ట్రాలకు ప్రయోజనం కలుగుతుందని కేంద్రమంత్రి అన్నారు. 5వేల ఏళ్ల చరిత్ర కలిగిన కటక్?తో పాటు నూతన రాజధానిగా అభివృద్ధి చెందిన భువనేశ్వర్? ఈ ప్రాజెక్ట్? ద్వారా ఎంతో లాభం కలుగుతుందని పేర్కొన్నారు.



## ఏసీబీకి పట్టుబడిన పురపాలక సీనియర్ అసిస్టెంటు

**టీ మీడియా ,ఆగస్టు 19,రంగారెడ్డి :**



జిల్లాతాండూరులో అవినీతి మరొకసారి వెలుగులోకి వచ్చింది. తాండూరు పురపాలక కార్యాలయంలో సీనియర్ అసిస్టెంటుగా పనిచేస్తున్న బి. రమేష్ అనే అధికారి లంచం తీసుకుంటూ తెలంగాణ అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టుబడ్డాడు.ఫిర్యాదుదారుడు తాను నిర్మించుకున్న ఒక షెడ్డుకు ఇంటి నంబర్ కేటాయించాలనగా, అందుకు ప్రతిగా 15,000 లంచం కోరిన రమేష్‌ను, డబ్బులు స్వీకరిస్తున్న సమయంలోనే అధికారులు పట్టుకున్నారు.తెలంగాణ ప్రభుత్వం తరచూ లంచగొండితనాన్ని అరికట్టేందుకు ప్రజలకు పిలుపునిస్తున్న విషయం తెలిసిందే. ఎవరికైనా ఏ ప్రభుత్వ ఉద్యోగి లంచం కోరిన పక్షంలో, వెంటనే తెలంగాణ అవినీతి నిరోధక శాఖను సంప్రదించాలని సూచించారు.